


"బావా... బావా!

......... ... ... ...

'ఇవ్వాళ తప్పకుండా వినాలి — బావా'.

... ... ...

ఏయ్! బావా నిన్నే! మాట్లాడ వేం! అంటూ ఉరక లేసే ఉత్సాహంతో తన బావ బుగ్గ మీద ఒక చిటి కేసింది రాధ.

'ఇదిగో రాధా! నీ కంత కొట్టాలని ఉంటే గదిలోకి తీసి కెళ్ళి మరీ కొట్టు! అంతేగాని ఈ వీధిలో మాత్రం ... అంటూ జేవురించిన ముఖంతో తీక్ష ణంగా అన్నాడు మూర్తి.

దాంతో ఉత్సాహ మంతా ఒక్కసారిగా గడ్డకట్టి పోయి, రాధ చిన్నబుచ్చుకుంటూ "ఎందుకు బావా, అంత కోపం! నిజంగా నిన్ను కొట్టగలనా?" అంటూ అమాయకంగా ప్రశ్నించింది.

"అవునులే! నువ్వు ఏంచేసినా చెయ్యాలని చెయ్యవ్! పోనే..."

'పోనీ గానీ, బావా! నే చెప్పే విషయం వింటావా! లేదా! చెప్పు!'

"ఊఁ..." అంటూ నిర్లిప్త భావంతో సిగరెట్టు ధూపాన్ని వలయాలు చుట్టిస్తూ దాంతో నిమగ్ను డైనాడు.

ఈ ఉపేక్షా భావాన్ని రాధ భరించలేక పోయింది. పట్టరాని కోపం వచ్చింది. అయినా మాట్లాడకుండా నిలబడి తన భర్త స్నిగ్ధ సుకుమారమైన ఆ సుందర మూర్తిలో కాఠిన్యానికి తా వెట్లా ఉందా? అని ఆలో చిస్తూ అతని హృదంత రాళాల్ని తెరచి చూట్టా నికై ప్రయత్నిస్తోంది.

ఇంతలోనే ఆ నిశ్శబ్దాన్ని భేదిస్తూ 'ఊఁ... చెప్పు! అన్నాడు మూర్తి.

"ఏమిటని?"

"అదే!"

"అదే అంటే సిగరెట్లా! కాఫీయా!" అంది కోపాన్ని అణచి పెడుతూ.

"అబ్బ! ఎట్లా నీతో!.

"అవును! నాతో చాలా కష్టంగా ఉంది మీకు!"

"అదికాదు— రాధా! మాట్లాడితే నా సిగరెట్ల, కాఫీ మీదకు దండయాత్ర చేస్తావ్! అవి నీ కేం అప కారం చేశాయ్ చెప్పు?"

"ఇంకేం చెయ్యాలి? నన్నూ, నా మాటల్నీ మర పించి నా కన్న ఎక్కువ ప్రాముఖ్యాన్ని గడించు కుంటున్నాయ్, చాలదూ!"

"అదా సంగతి! చెప్పావ్ కావేం! అయినా, రాధా! నాకు తెలియ కడుగు తాను. మహాకవి నండూరి చెప్పి నట్టు". "గాలికైనా తాను కౌగ లీ నన్నాడు" అన్న విషయం సార్థక పరచేట్టున్నావే! ఇంత స్వార్థపరు రాల వనుకోలేదు" అంటూ ఆమెను తన బాహు బంధాలతో బంధించి వళ్ళోకి తీసుకున్నాడు— మూర్తి.

## శ్రీమతి రాధా రాణి

కొన్ని నిమిషాల తరువాత మళ్ళీ ఈ ప్రపంచంలో పడ్డారు.

"అన్నట్టు ఏదో చెబుతా నంటివే? చెప్పలేదేం?"

"ఎందుకు చెప్పాలి? నే చెప్పను?"

"ఒట్టి పసిపిల్లల మనస్తత్వం నీది రాధా! ఇంత అమాయకురాలి వేం?"

"అమాయకురాల్నిగనుకనే నీఆటలు సాగుతున్నాయ్! ఇప్పటికి నాల్గుసార్లు నా ప్లాను గూర్చి చెప్పాలని ఎంతో సరదాతో రావడం— ఇట్లా కొట్లాడు కోడంతో కాలం కరగి పోవడం— నాకు మాత్రం అభిమానం లేదూ.

"పోనీలే, మానెయ్యి! దాని కోసం మనకు తగవు లాట ఎందుకు?"

"అవును! మానెయ్య కేం చేస్తాను? నీకు కావ లిస్తేగా నా మాటలు!"

రాధా! ఏమి టా ధోరణి! మతి పోతూన్నట్టుంది?

మతి పోదు మరి! ప్రతి రోజూ గంపెడాశతో కాలేజీనించి వస్తాను. కాస్సేపైనా కమ్మగా కబుర్లు చెప్పి కలకల లాడుతూ కన్నుల పండువు చేసి కిలకిలా నవ్విస్తావేమో! ఆ శ్రమంతా మర్చిపోదామని! ఎక్కడ! కలకల లేదు సరిగదా! కటకట ఎక్కువైంది! ఇంట్లో కాలు పెట్టే సరికి!

"నువ్వేనా ఉద్యోగం చేసేది? నేను మాత్రం చెయ్యడం లేదూ",

"అయితే"!

"ఏం లేదు— అలసి పోయి వచ్చి ఇద్దరం అలిగి కూర్చోకుండా ఏవో ఒకటి కొంత ప్రసన్నంగా ఉండటం మంచిదని"!

"అదే నేనూ చెప్పేది!"

"భలేగా ఉంది మరతగూ! ఇంతకీ ఇద్దరం ఉద్యోగం చెయ్యడం ఒక విధంగా అనవ్యకంగానే ఉన్న ట్టుందే?"

"చేతకాని వాళ్ళకు అన్నీ అనర్థకాలే!"

"అయితే, నే నిప్పుడు చేత కానివాణ్నంటావా?"

"అనను లెండి! అదట్లా ఉంచి, ముందు నా ప్రణాళిక వినండి! దొరగారు?"

"అమ్మయ్య! బ్రతికానురా! దేవుడా! ఇప్పటి కైనా మా ఆవిడకు మంచి బుద్ధి యిచ్చి తన పంచవర్ష ప్రణాళికను ప్రకటింప బోతూన్నందుకు!" అంటూ కిలకిలా నవ్వాడు మూర్తి.

"ఇదిగో! తమరు చేతా కోతాలు కట్టిపెట్టి ఏకా గ్రతతో వినండి. మొదటి విషయం ఏమిటంటే, మన క్రొత్త సంసారానికి మనం రెండు క్రొత్త దోమతెరలు కొనుక్కోవాలి."

మంచిదే! రేపు జీతం రాగానే నువ్వు కొనుక్కో!

నాకు మాత్రమే కాదు— తమరూ కొనుక్కోవా అని నా మనవి.

నా కెందుకు? అవసరం ఉండదులే!

మీ కేదీ అవసరం ఉండదు గాని, ఎవరైనా చూస్తే నవ్విపోతారు. భార్యా భర్తలు గెజిటెడ్ ఆఫీసర్లై ఉండి సరైన దోమతెరలు కూడా లేవని! తెలిసిందా?

నవ్వనీ! నాకేం నష్టం! లోకం కోసం...

సరేగాని! ఆ మొండి వాదన కట్టిపెట్టి అసలు తమ కెందుకు వద్దన్నారో కాస్త సెలవిస్తారా?

చెప్పు మన్నావా? తేవటివించి మనం, వేరే చక్కని గదిలో శయనించ బోతున్నాం అంటుంటే లోపల తెరలతో పని లేదు.

ఆఁ ... ఏమిటి మీ తపేది?

క్రొత్త గదిలో నిద్ర పోతామని!

కారణం?

ఏముంది? సుఖంగా ఉంటుందని!


ఇప్పుడు సుఖంగా లేదా మీకు!

అదెట్లా సాధ్యం— ఈ ఇరుకు గదిలో— ఇంత మంది మనుష్యుల మధ్య ... సుఖమా.

రాధ నిలువునా నీరై పోయింది. ఏం మాట్లాడాలో తెలియక వెంటనే లేచి లోపలికివెళ్ళి పోయింది. అర్ధరాత్రి తో జనాదికాలు నిర్వర్తించుకొని ఆమె గదిలోకి వెళ్ళి ఎట్లా చేరిందో ఆమెకే తెలియదు. ఏవేవో ఆలోచనలతో ఆమె బుర్ర తిరిగి పోతూంది. తన భర్త వచ్చి పడుకున్న విషయం కూడా గుర్తించనంతటి వైకల్యాన్ని పొందింది. రెండు మూడు మార్లు మూర్తి పలుకరించడానికి ప్రయత్నించాడు. కాని ఆమె పలుకలేదు. ఆమె మౌనానికి అతని మెత్తని హృదయం బాధ పడుతుందని ఆమెకు తెలుసు. ప్రక్కనే అతని వేడి నిట్టూర్పులు గాలి పిల్లల్లా వచ్చి మెల్లగా చెవుల్లో ఊది పోతూన్నాయి. కాని మనస్సులోని బాధ మాట పెకల నీయలేదు.

ఒక్కొక్కటిగా ఆమె స్మృతి పథంలో అనేక విషయాలు ప్రత్యక్షంకాసాగినయ్. తన భర్త అందరిలాంటి భర్త కాడు. తాను అందరిలా అతన్ని పొందనూ లేదు. రెండింటిలోనూ వైశిష్ట్యం ఉంది. అతడొక దేవతా మూర్తి. అతన్ని తన తపస్సుచేత, ధ్యాన ధారణచేత తనవాణ్ణిగా చేసుకుంది. అతడు తన పురాకృత ఫలం. తన వలపుల పంట. తన పెన్నిధానం. తన ఆదర్శ మూర్తి. యుగ యుగాలుగా జగాలన్నీ వెదుకుతూ అతని రాకకై ఎదురు చూస్తూ కూర్చుంది. పగిలిన తన జీవన మహతిని చక్కదిద్ద డానికి వచ్చాడు. తిరిగి తన మహతి షడ్జమ స్వరంలో జీవన రాగాన్ని లయమయం చేసుకో గల్గింది. భారత మహిళల్లో తానే ధన్యతమురాలనని గర్వించింది. అతన్ని వివాహ మాడిన ఆరు నెలల్లోనూ ఏనాడూ ఒక్క విరుద్ధ భావం వా రిద్దరి మధ్యా అడ్డు రాలేదు. ఎంతో అన్యోన్యంగా అర్ధ నారీశ్వరుల్లా మెలగుతూన్నారు. నిత్యనూత్నంగా, రసరాగ సమన్వితంగా తమ జీవితాల్ని మలచుకుంటూ అనుక్షణం అనురాగ సుధారసాన్ని పెంపొందింప చేసుకుంటూ ఆదర్శ జీవితాన్ని గడప దలచారు. అలాటి తమ మధుర జీవితంలో కొన్నప్పుడు వేడి గాలులు వీసురుతూ మాధుర్యానికి మాలిన్యాన్ని చేరుస్తున్నాయ్. అది మరు క్షణంలోనే తన కన్నీటి ప్రవాహంచే శోషితం చేయబడి మధుర తనాన్ని ఇనుమడింప జేస్తూంది.

కాని, ఈ నాటి సంఘటన అలాంటిది కాదు. తన సర్వస్వం అతడేనని నమ్మిన భర్త— క్షణం కూడా అతని ఎడబాటును సహించలేని-తాను ఈనాడు ఎలాంటి మాట విన్నది! ఎంత దుస్సహమైనది! సామాన్యంగా ఇది చాలా అల్పమైన విషయమే! అందులో పరస్పరం



అతని బుగ్గమీద ఒక చిటికేసింది రాధ

విడలేని చెలిమితో బంధించుకొన్న తమ దాంపత్యం తోనా ఇంత అన్యాయం జరగడం! లోకు లేమనుకుంటారు? కావాలని ఏరి కోరి చేసుకున్న జీవితం మూణ్ణాళ్ళ ముచ్చటయిందని గేలి చేస్తారు. అయినా తాను చేసిన అపరాధ మేమిటి? తన భర్తకు తా నేవిధంగానూ సంతోష సౌఖ్యాల్నివ్వలేక పోతోందా? తనవల్ల అతని జీవితం బాధకు గురౌతూందా? నిజమేనా? మరి. ఇన్నాళ్ళ అనిర్వచనీయమైన అమర సౌఖ్యం వట్టి భ్రమేనా? అయితే, తన మనస్సులోని బాధ చెప్ప కూడదూ! భేదభావం లేకుండా అన్యోన్యంగా ఉండే తమ మధ్య దాపరికాలు దేనికి? మనసిచ్చి మాట్లాడితే అతడు ఏది కోరినా తాను చెయ్యగలదు. తన సర్వస్వం అతనికై ధారపోయగలదే! అలాంటి తన హృదయాన్ని గుర్తించకుండా తన హృదయానికి ఈ విధంగా గాయం పరచడంలో ఉద్దేశం? ఎంత ఆలోచించినా తనకు అంతు చిక్కడం లేదు. ఈ విధంగా వ్యధపడుతూ ఆ రాత్రి వేగించేసింది.

ప్రతి రోజూ పని మనిషి కేకలు పెడుతూన్నా ఒక్క భర్త గాఢ పరిష్వంగాన్ని వదలి రాలేని రాధిక ఆనాడు ప్రభాతంలోనే లేచింది. కాలకృత్యాలు నెరవేర్చుకుంది. ఇంతలో మూర్తి కూడా లేచాడు. రెండు రోజుల నుండి దీర్ఘ కోపంలో [illegible] చూస్తున్న తన

(మిగతా 61 వ పేజీలో)